విలేకరులు కావలెను
ఆంధ్ర తెలంగాణ రెండు తెలుగు రాష్ట్రాలలో
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మండల
రిపోర్టర్, కంట్రిబ్యూటర్స్, యాడ్ ఎగ్జిక్యూటివ్స్, కావలెను
తెలుగు భాష పై అవగాహన, వార్తలు రాయగల సత్తా
ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
JBN NEWS 24/7
MOBILE : 8886090199, 9885211993,

అనంత ప్రభ
తెలుగు దిన పత్రిక
అనంతపురం శ్రీ సత్యసాయి 5
శనివారం 21 - 12 - 2024

# గార్లదిన్నె పోలీస్ స్టేషన్ వార్షిక తనిఖీ - జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్




అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

పోలీసు స్టేషన్ నిర్వహణ, సిబ్బంది పని తీరు, విధులు, ముఖ్యమైన కేసుల దర్యాప్తు, స్టేషన్ లో నిర్వహిస్తున్న కేసు డైరీ, విలేజ్ రోస్టర్ మరియు వివిధ క్రైమ్ రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను, రిసెప్షన్ కౌంటర్ ను, లాకప్ గదులను మరియు కంప్యూటర్ గదిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. పెండింగ్ కేసుల సీడీ ఫైల్స్ ను పరిశీలించి, ఆయా కేసుల పురోగతిని తెలుసుకుని తగు సూచనలు చేశారు. నేరాలు చేయాలంటే భయపడేలా శిక్షలు ఉండాలి... ఘటనా స్థలంలోని ఆధారాలు సేకరణ మొదలు చార్జిషీటు దాఖలు వరకు నాణ్యతగా విధులుండాలి

రోడ్డు ప్రమాదాల నియంత్రణకు గట్టిగా కృషి చేయాలి...వాహనాల తనిఖీ సందర్భంగా క్షుణ్ణంగా పరిశీలించి ఉల్లంఘనదారులపై లోతుగా చర్యలుండాలి. రోడ్డు భద్రత నిబంధనలు, మత్తు పదార్థాలు- అనర్థాలు, సైబర్ మోసాల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి. పోలీసు స్టేషన్ పరిధిలో తరుచూ జరుగుతున్న నేరాల నియంత్రణపై దృష్టి సారించాలన్నారు. బీట్స్ బాగా పెంచాలి. డైనమిక్ బీట్లు అమలు చేయాలి. స్టేషన్ పరిధిలో ఏ ఘటన ఏ సమయంలో జరిగినా నిర్ధేశిత రెస్పాన్స్ టైం లోపే చర్యలు తీసుకోవాలన్నారు. బీట్లు పర్యవేక్షణాధికారులు అలెర్ట్ గా ఉండి తరుచూ బీట్లు చెక్ చేయాలి. మహిళా పోలీసులు మరియు పోలీస్ సిబ్బందితో మాట్లాడి వారికి కేటాయించిన గ్రామాలకు సంబంధించిన సమాచారాన్ని, రౌడీలు, సస్పెక్ట్ లు మరియు పాత నేరస్తులకు సంబంధించిన నేర చరిత్ర మరియు ప్రస్తుత జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమానికి వచ్చే ఫిర్యాదుల పట్ల తక్షణమే స్పందించి పరిష్కార దిశగా జవాబుదారీతనంతో చర్యలు చేపట్టాలి. క్రమశిక్షణారహితంగా సిబ్బంది వ్యవహరిస్తే చర్యలు తీసుకుంటాం.

ఓపెన్ డ్రింకింగ్ మరియు డ్రంక్ అండ్ డ్రైవ్ కట్టడి చేయాలన్నారు. ఆకస్మిక/ డైనమిక్ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు.

రౌడీ షీటర్స్ మరియు చెడునడత కలిగిన వ్యక్తుల వివరాలు తెలుసుకుని, వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. పోలీస్ సిబ్బందితో ముఖాముఖి మాట్లాడారు. వారు నిర్వహిస్తున్న విధులు గూర్చి ఆరా తీశారు.

జిల్లా ఎస్పీ గారు తనిఖీలు నిర్వహించిన సమయంలో ఎస్పీ సి.సి ఆంజనే-య ప్రసాద్, గార్లదిన్నె ఎస్సై గౌస్ బాషా మరియు సిబ్బంది హాజరుగా ఉ న్నారు.

# 110 టూవీలర్ల సైలెన్సర్లను రోడ్డు రోలర్ తో ధ్వంసం చేయించిన జిల్లా ఎస్పీ




అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

అనంతపురంలో టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై జిల్లా ఎస్పీ శ్రీ పి.జగదీష్ కొరడా ఝుళిపించారు. నగర పోలీసులు స్వాధీనం చేసుకున్న 110 టూవీలర్ల సైలెన్సర్లను స్థానిక క్లాక్ టవర్ సమీపంలో ఎస్పీ గారు రోడ్డు రోలర్ తో తొక్కించి ధ్వంసం చేయించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనలకు విరుద్ధంగా ద్విచక్ర వాహనాలకు కంపెనీ సైలెన్సర్లు కాకుండా వాటి స్థానంలో భారీ శబ్దం వచ్చే సైలెన్సర్లు బిగించుకుని రోడ్లపైకి వస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలు అసౌకర్యానికి గురి కావడమే కాకుండా శబ్ద కాలుష్యం ఏర్పడుతుందన్నారు. ఒక్కోసారి సాటి వాహన చోదకులు ఏకాగ్రత లోపించి ప్రమాదాలకు గురయ్యే అవకాశముందన్నారు. వీటన్నింటినీ దృష్టిలో ఉంచుకుని టూవీలర్లకు సైలెన్సర్లు బిగించుకుని భారీ శబ్దాలు చేసుకుంటూ తిరుగుతున్న వారిపై చర్యలు తీసుకునేందుకు స్పెషల్ డ్రైవ్ చేపట్టడం జరిగిందన్నారు. ఈనేపథ్యంలో కంపెనీ ఇచ్చే సైలెన్సర్లను మాత్రమే ఉపయోగించాలని వాహనదారులకు సూచించారు. అధిక శబ్ధాలు వచ్చే సైలెన్సర్ల వల్ల ప్రజారోగ్యం దెబ్బతింటుందని పేర్కొన్నారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీతో వచ్చిన సైలెన్సర్లను ఎలాంటి మార్పు చేసినా.. వాహనదారుడితో పాటు మార్పు చేసిన మెకానిక్ లపై క్రిమినల్ చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. బైక్ యజమానికి 3 నెలల జైలు, రూ.10వేల వరకు జరిమానాతో పాటు 3 నెలలపాటు లైసెన్స్ రద్దు చేసా-_మని ఎస్పీ గారు స్పష్టం చేశారు. ఈకార్యక్రమంలో అనంతపురం డీఎస్పీ వి.శ్రీనివాసరావు, సి.ఐ లు, తదితరులు పాల్గొన్నారు.

# రాశినేని ట్రస్టు ముసుగులో విద్యా అక్రమాలు

- జగద్గురు సాక్షిగా అక్రమాలు
- ఏడుగురు స్థానికేతరుల తో ట్రస్ట్ ఏర్పాటు
- ఏడుగురు ఒకే కుటుంబానికి చెందిన వ్యక్తులు
- హై స్కూల్ కు ప్రైమరీ స్కూల్ కు తేడా తెలియదా?




ఉరవకొండ , డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఓ ట్రస్టు ముసుగులో అనేక అవినీతి అక్రమాలకు పాల్పడుతోంది. ఓ సంస్థ, ట్రస్ట్ ఏర్పాటులో కొన్ని నియమ నిబంధనలు పాటించాలి. అన్ని కులాల వారికి మతాల వారికి, స్త్రీ,పురుషులకు సమ ప్రాధాన్యత కల్పించాలి. ఆయా ప్రాంతీయ అవసరాలకు అనుగుణంగా విద్యా వైద్యం ఆర్థిక సమానతలు తొలగించే విధంగా లక్ష్యాలను ఏర్పాటు చేసుకొని, తదనుగుణంగా సేవలు కొనసాగించాలి. అయితే ఆ సంస్థ, ట్రస్ట్ నియమాలను నిబంధనలను పూర్తిగా తుంగలోకి తొక్కి ఒకే కుటుంబానికి చెందిన ఏడుగురి చే ముఖ్యంగా స్థానికేతర మండలేతర, ఇతర దేశానికి చెందిన వ్యక్తులతో ఏర్పాటుచేసిన ట్రస్ట్ కేవలం వ్యాపారాత్మక ధోరణితో వ్యవహరిస్తూ సేవల ముసుగులో అక్రమాలకు పాల్పడుతుంది.

ఎడిషన్ పాఠశాల ఏడు సంవత్సరాలుగా గుర్తింపు నిబంధనలకు పాతర వేసింది గుర్తింపు పొందటానికి ఫైర్ సర్టిఫికెట్ తప్పనిసరి అయితే ఏనాడు రెన్యువల్ చేయించుకోలేదు. అర్హత పొందిన ఉపాధ్యాయులచే విద్యను బోధించాలి అయితే సగానికి పైగా అనర్హులతో బోధిస్తూ తల్లిదండ్రులను నిట్ట నిలువునా మోసగిస్తోంది. ప్రైమరీ స్కూల్ కు హై స్కూలుకు తేడా తెలియకుండా వ్యవహరిస్తోంది.

అయితే మండల విద్యాధికారి కాసులకు కక్కుర్తి పడి కళ్ళున్న కబోదిలా వ్యవహరిస్తున్నారు. వెంకటాద్రి పల్లికి చెందిన కోదండ రాముడు ఉరవకొండ లో ట్రస్ట్ ఏర్పాటు చేశారు. ఇతను బళ్లారిలో నివాసం ఉంటున్నారు. మొత్తం ఏడుగురు సభ్యులతో ట్రస్ట్ ఏర్పాటయింది. ఆర్ శ్రీరాములు అనంతపురంలో ఉంటున్నారు. ఇతను మరణించారు. మరో సభ్యురాలు గీత, చంద్రశేఖర్లు ఈ ఇరువురు సభ్యులు కోదండ రామునికి కూతురు అల్లుళ్ళు. మరో సభ్యుడు శ్రీహరి ఇతను కోదండ రామునికి స్వయానా కుమారుడు కాగాఇతను అమెరికాలో స్థిరపడినాడు. శ్రీమతి జయమ్మ కోదండ రాముని భార్య బళ్లారిలో నివాసం ఉంటున్నారు.. మరో సభ్యురాలు టి లక్ష్మి విడపనకల్ మండలం దొనేకల్ గ్రామవాసి. ట్రస్ట్ ఏర్పాలో ఆరుగురు మంది మొత్తం కోదండ రాముని కుటుంబ సభ్యులే. ఇతర కులాల ప్రాముఖ్యత ప్రాధాన్యత ఇవ్వలేదు. ప్రస్తుతం కేవలం వ్యాపారత్మక ధోరణితో వ్యవహరిస్తూ విద్యను వ్యాపారం చేస్తూ సేవల ముసుగులో అక్రమాలకు పాల్పడుతుంది. జగద్గురు సాక్షిగా ట్రస్ట్ ఏనాడు ప్రజాసేవలో నిమగ్నం కాలేదు. కనీసం అత్యంత పేద, తల్లిదండ్రులు లేని వ్యక్తులకు ఏనాడు ఉచిత విద్యను అందించిన పాపాన పోలేదు.ఇక గుర్తింపు నిబంధనలకు పాతరవేసి, ఇష్టారాజ్యం,గా వ్యవహరిస్తూ, మటఆస్తులను అక్రమంగా పొంది, చట్ట వ్యతిరేకంగా ఇతరులకు అన్యాక్రాంతం చేయటానికి పూనుకున్న వ్యక్తులపై చర్యలు చేపట్టాల్సిన అవసరం ఎంతైనా ఉంది.?

# పేదవి చీలిక, గ్రహణం మొర్రి తో బాధపడుతున్నా పిల్లలకు స్క్రీనింగ్




అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమం లో భాగంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని జిల్లా త్వరిత చికిత్స కేంద్రం ( డి ఈ ఐ సి ) నందు మెడికల్ సూపరింటెంట్ డాక్టర్ వెంకటేశ్వరరావు మరియు జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ దేవి , జిల్లా పరివేక్షణ అధికారి నారాయణ స్వామి అధ్వర్యం లో ఎవిఆర్ హాస్పిటల్ వారి సహకారం తో పేదవి చీలిక, గ్రహణం మొర్రి తో బాధపడుతున్నా పిల్లలను డాక్టర్ ఎ విజయ్ కుమార్ ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ సర్జన్ , డాక్టర్ యస్యస్విని ఓరల్ మాక్సిల్లో ఫేషియల్ ఫేషియల్ సర్జన్ స్క్రీనింగ్ చేసి అవసరం అయిన పిల్లలకి శస్త్ర చికిత్స కోసం ఎవిఆర్ హాస్పిటల్, హైదరాబాదుకు రెఫర్ చేయడం జరిగింది, పెదవి చిలిక మరియు గ్రహం మొర్రి గురించి పిల్లల తల్లి తండ్రులకు ప్రత్యేక నోటి శుభ్రత పాటించాలని ఇప్పటి వరకు 200 పైగా కేసులును గూర్చి 182 పైగా శాస్త్ర చికిత్స చేయించి తధుపరి అవసరమైన వల్లకీ స్పీచ్ థెరపీ ద్వార పిల్లలు సాధారణ స్థితికి తెచ్చాము అని డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు గారు తెలియచేశారు. అవసరమైన పిల్లలకి పీడియాట్రిక్ కార్డియాలజిస్ట్ డాక్టర్ రాజేష్ గారు 2డి ఎకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్య నిపుణులు డాక్టర్ శ్రీవిద్య, మేనేజర్ రజిత, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ జగదీష్, డెంటల్ డాక్టర్ ముత్యాలమ్మ, సోషల్ వర్కర్ రాజేశ్వరి మరియు డి ఈ ఐ సి సిబ్బంది పాల్గొన్నారు. ఇక్కడికి వచ్చిన వారందరికీ సాయి ట్రస్ట్ వారు ఉచితంగా భోజన సదుపాయం కల్పించడం జరిగినది.

# నేడే జగనన్న జన్మదిన వేడుకలు




ఆత్మకూరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని దివంగత నే డాక్టర్ వై-యస్సార్ గ్రహం వద్ద శనివారం 21-12-2024 ఉదయం గం.9.00 లకు మన ప్రియతమ నాయకుడు మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా కేక్ కటింగ్ కార్యక్రమం జరుగును.కావున మండలంలోని వైస్ ఎంపీపీ లు, ఎంపీటీసీలు , సర్పంచ్లు, ముఖ్య నాయకులు వార్డు మెంబర్లు, కార్యకర్తలు, అభిమానులు, ప్రతి ఒక్కరూ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వైసిపి మండల కన్వీనర్ పూజారి లక్ష్మీ నరసింహులు, మండల ఎంపీపీ సుబ్బర హేమలత, యూత్ కన్వీనర్ కొండారెడ్డి, ఒక ప్రకటనలో పత్రిక ద్వారా ప్రజలకు, వైసీపీ కుటుంబ సభ్యులకు తెలియజేశారు. అలాగే పాత్రికేయులు పత్రికా విలేఖరులు ప్రతి ఒక్కరూ కార్యక్రమాన్ని కవరేజ్ చేయవలసిందిగా మనవి.

# హోం మంత్రి అమీషా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలి. విహెచ్పిఎస్,డిహెచ్పిఎస్




కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని శుక్రవారం రోజున విహెచ్పిఎస్, పీహెచ్పీఎస్ నాయకులు ప్రెస్ మీట్ నిర్వహించారు. పార్లమెంటు సభలో అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి వ్యవ్యంగా మాట్లాడిన మాట తీరు పై చర్యలు తీసుకోవాలని విహెచ్పిఎస్, డిహెచ్పిఎస్ నాయకులు డిమాండ్ చేశారు.

భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారిని సభలో కించపరిచిన అమిత్ షా పై చర్యలు తీసుకోవాలని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పేరును పార్లమెంటులో భారత రాజ్యాంగం ప్రకారం ప్రజల చేత ఎన్నుకోబడిన గౌరవ పార్లమెంటు సభ్యులు పార్లమెంట్ భవనం సమావేశంలో గౌరవ సభ్యులు అంబేద్కర్ గారి పేరును భారతదేశానికి హోదాలో ఉన్నటువంటి రాజ్యాంగ చట్టం ప్రకారం అమిత్ షా ఎందుకు ఉచ్చరిస్తారు. అంబేద్కర్ బదులుగా దేవుని స్మరిస్తే పుణ్యం కలుగుతుందని వ్యంగ్యంగా మాట్లాడడం చూస్తే కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి మోడీ ప్రభుత్వ నిజస్వరూపం బయటపడిందని తెలిసింది భారతదేశ వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజలను దృష్టిలో ఉంచుకొని రచించిన భారత రాజ్యాంగం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఐక్యరాజ్యసమితిలో ప్రతిష్ఠించారు అలాంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ నను దుర్మార్గపు చర్యగా భావిస్తున్నాము సంబంధించిన అధికారులు%జ% చర్యలు తీసుకోవాలని అలాగే అమిత్ షా దేశ ప్రజలకు పేషరతుగా క్షమాపణ చెప్పి తీరాలని పీహెచ్పీఎస్ దళిత కుల పోరాట సమితి ఆధ్వర్యంలో డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో దళిత కుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి మల్లికార్జున, ఎమ్మార్పీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి లక్ష్మన్న, నాయకులు రామచంద్ర, విహెచ్పీఎస్ జిల్లా నాయకులు రామాంజనేయులు, వీరా రమణ విహెచ్పిఎస్ నాయకులు జిల్లా నాయకులు ముత్యాలప్ప, తదితరులు పాల్గొన్నారు.

# శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పై ఆరోపలని ఖండించిన టిడిపి నాయకులు



శింగనమల, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

శింగనమల కేంద్రంలో.శ్రీ ఆత్మా రామస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో సింగనమల తెలుగుదేశం పార్టీ నాయకులు నిన్నటి రోజున అనంతరంలోని సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి శ్రావణ్ శ్రీ నివాసం నందు మాట్లాడినటువంటి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వాటిని ఖండిస్తూ మాట్లాడిన తెలుగుదేశం పార్టీ నాయకులు పార్టీ కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సింగనమల ఎమ్మెల్యే మరియు సీనియర్ నాయకురాలు బండారు లీలవతి పైన ఆరోపణలు చేయడం మంచిది కాదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా కష్టపడిన ప్రతి కార్యకర్తలను గుర్తించి వారికి అన్ని విధాల ఆదుకోవడంలో ముందు ఉంటున్న ఎమ్మెల్యే కానీ కొందరు కావాలనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో వైరల్ చేయడానికి.మాట్లాడిన వంటి వీడియోలు వైసీపీ వారి ద్వారా గ్రూపుల్లో సెండ్ చేయడం మంచిది కాదన్నారు ఈ కార్యక్రమంలో సి.వెంకటేష్, పెద్ద నాగముని, ఆయకట్టు ప్రెసిడెంట్ గార్లదిన్నె సత్యనారాయణ మాసులచంద్ర, అనీల్, రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సంక్షేమ అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ ఎం ఆదినారాయణ, గ్రామ కమిటీ అధ్యక్షులు బండి వెంకటనారాయణ, తెలుగు యువత శింగనమల మండల అధ్యక్షులు కాయల సురేష్ యాదవ్, శంకర్ నారాయణ, డీలర్ మసూద్ వలి, స్కూల్ కమిటీ చైర్మన్ సురేష్, సురేంద్ర, బెస్త శంకర్,యన్.పి వీరాంజనేయులు, వడ్డే అంజి ఐటిడిపి చంపియన్ ముని, శివశంకర్, తిరుమలేష్ రామచంద్ర తదితరులు పాల్గొన్నారు

## 535సర్వేనెంబర్ భూమిని పరిశీలించిన జిల్లా రెవెన్యూ అధికారులు



కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండల కేంద్రంలో 535 సర్వేనెంబర్ లోని భూములను శుక్రవారం రోజున జిల్లా సర్వేయర్, భూమి రికార్డుల అధికారి పరిశీలించారు,ఏపీఐసీసీ భూములను, అహుడ వెంచర్లను, 535 సర్వేనెంబర్లో ఆక్రమునకు గురైన భూములను, అందులో సాగుచేసిన పంటలను పరిశీలించారు, అనంతపురం బళ్లారి జాతీయ రహదారి నుంచి ఏపీఐఐసి భూము లలోకి రహదారి కి సంబంధించిన సర్వే నంబర్లను పరిశీలించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వేయర్ రూప్ల నాయక్, అనంతపురం డి ఐ ఓ ఎస్,గుప్తా, కూడేరుమండల ఇంచార్జ్ తహసిల్దార్ మహబూబ్ బాషా, కూడేరు వీఆర్వో రమేష్, మండల సర్వేయర్ ఆయేషా సిద్ధికి, కమ్యూనిటీ సర్వేయర్ కూడేరు, వసీం ఖాన్, విలేజ్ సర్వేర్లు, తదితరులు పాల్గొన్నారు.

## కేజీబీవీ నందు వైద్య పరీక్షలు నిర్వహించిన ఏఎన్ఎం లు



కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల నందు విద్యార్థినీ లకు శుక్రవారం రోజున రాష్ట్రీయ కిషోర్ వికాస్ పాఠశాల ఆరోగ్య కార్యక్రమాన్ని నిర్వహించారు అందులో భాగంగా. విద్యార్థినిలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినిలకు రక్తహీనత,బిపి షుగర్ లాంటి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.

## రామ, లక్ష్మిన్ బ్రదర్స్ వారి కూతురు వివాహానికి హాజరైన గుండారపు శ్రీధర్ చౌదరి



కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల కేంద్రంలో శ్రీసంగమేశ్వర స్వామి దేవాలయం నందు టిడిపి నాయకులు రామ్,లక్ష్మణ్ బ్రదర్స్ వారి కూతురు వివాహానికి ముఖ్య అతిథులుగా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి గుండారపు శ్రీధర్ చౌదరి హాజరై నూతన వధూవరుల ను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కన్వీనర్ మురళి,నరేష్.బాట వెంకటేష్.నారాయణస్వామి.గొల్ల వెంకటేష్. అంకె అక్కులప్ప.రమేష్. వారదప్ప.చిట్టి రాజన్న.తదితరులు పాల్గొన్నారు.

## కీర్తిశేషులు శ్రీ శ్రీ రామ రామయ్య గారి జ్ఞాపకార్థం పీహెచ్సీకి ఐస్ యు కాట్ వితరణ




ఆత్మకూరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఆత్మకూరు మండలం స్థానిక మండల కేంద్రంలోని కీర్తిశేషులు శ్రీ రామా రామయ్య ప్రథమ వర్ధంతి సందర్భంగా వారి కుమారులు శ్రీరామ్ కార్తీక్ నందన్ శ్రీరామ్ కొండయ్య, శుక్రవారం రోజున గవర్నమెంట్ హాస్పిటల్ కి ఐసియూ కాట్ వితరణ చేశారు.ఈ కార్యక్రమంలో శ్రీ రామ్ కార్తీక్ నందన్ శ్రీరామ్ కొండయ్య శ్రీరామ్ హర్ష దుబ్బ రవీంద్ర రెడ్డి కందుల ఓబులపతి ఇబ్బిలి పోలన్న మూడిండ్ల ఆదెప్ప తదితరులు పాల్గొన్నారు.

# జాతీయ ఇంధన పొదుపు కార్యక్రమంలో భాగంలో విద్యుత్ ఉద్యోగస్తులు పట్టణంలో ర్యాలీ

తాడిపత్రి, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

ఈ రోజు ఇంధన పొదుపు వారోత్సవాలలో భాగంగా తాటిపత్రి సబ్ డివిజన్ వారు తాటిపత్రిమున్సిపాలిటీ లో .. విద్యుత్ ఉద్యోగులు అందరూ ఈరోజు అనగా.19-12బి2024 తేదిన తాటిపత్రి పట్టణము నందు విద్యుత్ ఉద్యోగస్తులు జాతీయ ఇంధన పొదుపు కార్యక్రమం నిర్వహించు భాగంలో కరెంట్ ఆఫీస్ నుంచి వైయస్సార్సర్కిల్ వరకు కరెంటు పొదుపు గురించి పట్టణంలో ర్యాలీ నిర్వహించడం జరిగింది.. డిఈఈ ప్రభాకర్ రావు మరియు ఎఎఓ నరసప్ప. డి1 ఎఈ శ్రీనివాసరెడ్డి. డి 2 ఏ ఈ వీరాంజనేయరెడ్డి. రూరల్ ఏ ఈ సుదర్శన్ రెడ్డి మరియు విద్యుత్ సిబ్బంది పాల్గొనడం జరిగింది. వినియోగ దారులకు




విద్యుత్ పొదుపు పై అవగాహన కల్పించడం జరిగింది..మరియు సోలార్ అమర్చుకొను ఆవశ్యకత ను తెలియచేసారు...

# ఎన్ సి సి క్యాంపు నందు మలేరియా ముందస్తు నివారణ చర్యలు చేపట్టిన వైద్యాధికారులు

కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం స్థానిక మండల పరిధిలోని బ్రాహ్మణపల్లి ఎన్ సి సి క్యాంపు నందు డిసెంబర్ 21 నుండి 31 వ తారీకు వరకు నిర్వహించే ఎన్ సి సి క్యాడెట్లు శిక్షణ కార్యక్రమమునకు తెలంగాణ రాష్ట్రము మరియు మన రాష్ట్రములోని వివిధ జిల్లాల నుండి శిక్షణా నిమిత్తము వస్తున్న సుమారు 500 మంది క్యాడెట్లు, 50 మంది సిబ్బంది ఆరోగ్యమును దృష్టిలో ఉంచుకొని మలేరియా ముందస్తు నివారణ చర్యల్లో భాగంగా ఎన్.సి.సి క్యాంపు లో గల 60 రూములలో అనంతపురం మలేరియా సబ్ యూనిట్ అధికారి మద్దయ్య పర్యవేక్షణలో మలాథియాన్ డబ్ల్యూ డి పి 25% అనే మందును పిచికారి చేయించారు. దోమలు ఎక్కువగా ఉన్నందువలన ఇక్కడకు వచ్చే క్యాడెట్లు మరియు శిక్షణ ఇచ్చే శిక్షకులు మలేరియా బారిన పడకుండా ముందస్తు చర్యలు చేపట్టినట్లు సబ్ యూనిట్ అధికారి తెలియజేశా-



-రు. ఈ మలాథియాన్ డబ్ల్యూ డి పి మందు ప్రభావము 6 నుండి 8 వారాల వరకు ఉంటుందని తెలియజేశారు. ప్రతి రెండు మాసాలకు ఒకసారి ఎన్ సి సి క్యాంప్ నందు ఈ ముందస్తు చర్యలు చేపడుతున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ సూపర్వైజర్లు నూర్ భాషా, శ్రీధర్ మూర్తి, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కూడేరు ఆరోగ్య పర్యవేక్షకుడు రవీంద్ర, ఆరోగ్య కార్యదర్శి ఎస్.ఎస్. భాను మరియు ఆశా కార్యకర్త పెద్దక్క పాల్గొన్నారు.

# మూడు రోజులు పాటు దివ్యాంగులకు మీటింగు

శింగనమల, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

సింగనమల నియోజవర్గంలో బుక్కరాయసముద్రం మండల కేంద్రంలో ఆడిట్ స్కూల్ సెకండ్ క్యాంపస్ లో మూడు రోజులు పాటు దివ్యాంగులకు మీటింగు పెట్టుకోవడం జరిగినది.చంద్రకళ, ఆదినారాయణ పిల్లల్ని సంరక్షించి బాద్యత మనమందరం తీసుకోవాలి అన్నారు శివప్రసాద్ యాదవ్

దివ్యాంగులకు న్యాయపరమైన సమస్యలుంటే, జిల్లా న్యాయధి కాతి సేవా సంస్థ ద్వారా సలహాలు పొందవచ్చని అందుకు మా సహ-య-సహకార్నాంటాయని 'తెల్పనాయ

ఆర్.రవికుమన్ నియమితులైన సివిల్ సర్జన్ జి.హెచ్ పెన్షన్లు, కృత్రిమ ఉప కరాంగాలు, పదరం మొదలగు వాటి గూర్చి వివరిస్తూ సబ్యాలదిగిన ప్రశ్నలకు సమిచున. చెప్పారు., అందరికి అందుబాటులో వుండే ప్రభుత్వం చర్చిస్తామని తెలను ముఖ్యంగా పెన్షని వెంఫికెషన్ను మీ ఇంటికి వస్తే(సిచ్చింది) తాగిన డాహ మెంట్స్ చూపిం చాలని తెల్పినారు హిమోఫిలియా వ్యా వాచీగ్రస్థలకు మెడిసన్ అందుబాటలో వచ్చింద

సంఘాల వున్న వారికి బ్యాంక్ రుణాలుఎన్ని సంఘాల 'కు రాతిదీ వాటి వివరాలను తెలయజాయలని (అక్షరపం) చర్చలు తీసక్కరి వెంటనే చేయిస్తామని తెల్పఛార



బ్యాకుల్లో ర్యాంప్స్ లేని చోట తగిన చర్చలు ఆసకేతి ర్యాంపులు నిర్వహిస్తామని తెల్పనారు.అర్హత వున్న వారికి ఇప్పిస్తామని తెలిపి రెంట్ విషయంలో జాగ్రత్తగా వుండాలని తగిన జాగ్రత్తలు గూర్చి సబ్బులందరి కొన్ని చోట్ల అహూడేరు మండలం) కరెంట్ తీగలు చాలా క్రింద వేలాడి వున్నాయిని తెల్పిన ప్రతాప్ రెడ్డి ,రవివదారెడ్డి "అర్హత వున్న వారందరికి నైపు ణాభివృద్ధి మీద శిక్షణ కల్పించి తగిన జీవనోవిందులు చూపుతామని దివ్యాంగుల స్వశక్తీకరణ కార్య అమం-224 బుక్క రాయసముద్రం ఈ కార్యక్రమంలో రఫీ ఎస్ టి ఎల్ జీవో స్లో మండల సమ్మెకు సభ్యులు

# చట్టాలున్నది మొగుళ్లను బెదిరించడానికి కాదు.. సుప్రీంకోర్టు సంచలన వ్యాఖ్యలు

ఉరవకొండ , డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ప్రభుత్వాలు అమల్లోకి తెచ్చిన కఠిన చట్టాలు మహిళల సంక్షేమం కోసమే కానీ.. భర్తలను శిక్షించడం, బెదిరించడం, దోపిడీ చేయడానికి కాదని సర్వోన్నత న్యాయస్థానం మండిపడింది. వివాహ వ్యవస్థను హిందువులు ఎంతో పవిత్రమైనదిగా, కుటుంబానికి బలమైన పునాదిగా భావిస్తారని, అది వ్యాపార సాధనం కాదని స్పష్టం చేసింది.భార్యను చిత్రహింసలకు గురిచేశారని, వేధింపులకు పాల్పడుతున్నారని, అత్యాచారాలు జరిపారన్న ఆరోపణలను గంపగుత్తగా పేర్చి.. చట్టాల్లోని పలు సెక్షన్ల కింద భర్త, అతడి కుటుంబంపై కేసులు పెడుతున్నారని వ్యాఖ్యానించింది.ఈ మేరకు మహారాష్ట్రలోని పుణేకు చెందిన ఓ దంపతుల విడాకుల కేసు విచారణ సందర్భంగా జస్టిస్ బీవీ నాగరత్న, జస్టిస్ పంకజ్ మిట్టల్ ధర్మాసనం గురువారం ఈ వ్యాఖ్యలు చేసింది.

తీవ్ర మనస్పర్థలతో వేర్వేరుగా ఉంటోన్న దంపతుల వైవాహిక బంధాన్ని రద్దు చేసిన ధర్మాసనం.. భార్యకు శాశ్వత భరణం కింద రూ.12 కోట్లను నెల రోజుల్లోగా చెల్లించాలని సదరు భర్తను ఆదేశించింది. ఇదే సమయంలో అతడిపై ఉన్న క్రిమినల్ కేసులను కొట్టివేసింది. భార్య తరపున బేరసారాలు



సాగించడానికి భర్త, ఆయన కుటుంబం తీవ్రమైన ఆరోపణలు చేయటం ప్రస్తుతం ఫ్యాషన్గా మారిందని ధర్మాసనం అసహనం వ్యక్తం చేసింది. ఈ డిమాండ్లలో ఎక్కువగా ఆర్థికపరమైనవే ఉంటున్నాయని ధర్మాసనం పేర్కొంది.అహం, కీర్తి వంటి అంశాలతో భార్యాభర్తల మధ్య చిన్న చిన్న వివాదాలు తీవ్రమైన పరిణామాలకు దారితీస్తాయి.. సయోధ్య లేదా కలిసి ఉండటానికి అవకాశం లేనంతగా సంబంధాలు దెబ్బతింటాయి" అని న్యాయమూర్తులు వ్యాఖ్యానించారు. "భరణం నిర్ణయం వివిధ అంశాలపై ఆధారపడి ఉంటుంది.. ఇందులో ఏకపక్ష ఫార్ములా ఉండకూడదు.. పరస్పర అంగీకారం ద్వారా వివాహాన్ని రద్దు చేయాలని కోరుతూ దాఖలైన పిటిషన్లో కోర్టు చెప్పినట్టు భరణం చెల్లించడానికి అంగీకరించారు అని పేర్కొన్నారు

# బండారు శ్రావణి శ్రీ పై ఆరోపలని ఖండించిన ఎమ్మార్పీఎస్ నాయకుడున

శింగనమల, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

సింగనమల నియోజకవర్గ శాసనసభ్యురాలు బండారు శ్రావణి శ్రీ పై ఆరోపలని ఖండించిన శింగనమల కేంద్రంలో డాటర్ అంబేద్కర్ విగ్రహం దగ్గర మాట్లాడిన ఎమ్మార్పీఎస్ నాయకుడు. జిల్లా కార్యదర్శి.చిన్న జలాలపురం.ఓబులేసు ఏర్పాటు చేసిన పత్రికా విలేకరుల సమావేశంలో నిన్నటి రోజున అనంతరంలోని సింగనమల నియోజకవర్గ ఎమ్మెల్యే బండారి శ్రావణ్ శ్రీ నివాసం నందు మాట్లాడినటువంటి ఒక వీడియో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో వాటిని ఖండిస్తూ మాట్లాడిన కార్యకర్తల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న సింగనమల ఎమ్మెల్యే మరియు సీనియర్ నాయకురాలు బండారు లీలవతి పైన ఆరోపణలు చేయడం మంచిది కాదని తెలుగుదేశం పార్టీ కార్యకర్తలుగా కష్టపడిన ప్రతి కార్యకర్తలను గుర్తించి వారికి అన్ని విధాల ఆదుకోవడంలో ముందు




ఉంటున్న ఎమ్మెల్యే కానీ కొందరు కావాలనే ఉద్దేశంతో సోషల్ మీడియాలో వైరల్ చేయడానికి మాట్లాడిన వంటి వీడియోలు వైసీపీ వారి ద్వారా గ్రూపుల్లో సెండ్ చేయడం మంచిది కాదన్నారు తదితరులు పాల్గొన్నారు

## కరుట్లపల్లిలో ఘనంగా వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట



కూడేరు, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

కూడేరు మండలం మండల కేంద్రంలోని కరుట్లపల్లి గ్రామంలో శుక్రవారం రోజున స్థానిక వాల్మీకుల ఆధ్వర్యంలో వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ఠను ఘనంగా నిర్వహించారు. వేద పండితుల ఆధ్వర్యంలో ఉదయం నుంచి ప్రత్యేక పూజలు,హెూమాలు చేశారు. అనంతరం విగ్రహ ప్రతిష్ఠ నిర్వహించారు.ఈ సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు జ్యోతులను మోసుకుని ఊరేగింపుగా వెళ్లి వాల్మీకి మహర్షికి సమర్పించారు. ఈ మహెూత్సవానికి వివిధ గ్రామాల నుంచి వాల్మీకులు పెద్దఎత్తున తరలి వచ్చారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం గ్రామంలో వాల్మీకి మహర్షి చిత్రపటాన్ని ఊరేగింపు కార్యక్రమాన్ని నిర్వహించారు.

## సత్ గాడ్గే బాబా చిత్రపటానికి పూలమాలు వేసిన నివాళులు



అనంతపురం, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

చాకలి ఐలమ్మ కాలనీలో స్వచ్ఛ భారత్ కోసం పరితపించిన సత్ గాడ్గే బాబా శుక్రవారం ఘనంగా నివాళులు అర్పించారు. ఏపీ రజక వృత్తిదారుల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి లింగమయ్య మాట్లాడుతూ... గాడ్గే బాబా మహారాష్ట్రలో జన్మించారన్నారు. పేదల సమస్యల పట్ల పోరాడే వ్యక్తి అని కొనియాడారు. అప్పట్లోనే శ్రమదానం చేసి పరిశుభ్రత కోసం తపించాడని భారత్ రాజ్యాంగ నిర్మత బిఆర్ అంబేద్కర్ గాడ్గే బాబాని అభినందించడం జరిగిందన్నారు . అలాంటి మహనీయులని కేంద్ర ప్రభుత్వం వర్ధంతి జయంతి నిర్వహించాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో చేతి వృత్తిదారుల సమాఖ్య జిల్లా కార్యదర్శి సివి హరికృష్ణ జిల్లా ఉపాధ్యక్షుడు సి నాగప్ప,ఐలమ్మ కాలనీ సిపిఐ కార్యదర్శి నాగరాజు, సహాయ కార్యదర్శిలు సంజీవులు, లక్ష్మీనారాయణ, చేతి వృత్తి దారుల సమాఖ్య గౌరవాధ్యక్షులు ఈశ్వరమ్మ చేతి వృత్తిదారుల సమాఖ్య నగర కార్యదర్శి వీరాంజి లక్ష్మీదేవి, వీర నారాయణప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మతులు.



శింగనమల, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

మండల కేంద్రంలోని విద్యుత్ సబ్ స్టేషన్ నందు ఉదయం 9 గంటల నుండి ట్రాన్స్కో ఏ ఈ విజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత కొద్ది సంవత్సరాలుగా ఉన్న పాత విద్యుత్ పరికరాలను తొలగించి కొత్త పరికరాలను ఏర్పాటు చేస్తున్నారు. కావున మధ్యాహ్నం 4 గంటలకు తిరిగి విద్యుత్ సరఫరాఅవుతుంది అని మండల ఏఈ విజయ్ కుమార్ తెలిపారు.

## అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ జన్మదిన శుభాకాంక్షలు



శింగనమల, డిసెంబర్ 19 (అనంత ప్రభ)

అనంతపురం గౌరవ పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ అనంతపురం తెలుగుదేశం పార్టీ అధికార ప్రతినిధి మరియు రాష్ట్ర పంచాయతీరాజ్ ఛాంబర్ కార్యనిర్వాహక కార్యదర్శి డేగల కృష్ణమూర్తి ఆయన నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఈ సందర్భంగా గౌరవ పార్లమెంట్ సభ్యులకు బొకే శాలువాతో సన్మానించడం జరిగింది జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో అనంతపురం జిల్లా టిఎన్టియుసి అధికార ప్రతినిధి నిట్టూరి శివాజీ జిల్లా బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి కొయ్యగూర పెద్దన్న జిల్లా తెలుగు యువత అధికార ప్రతినిధి వడ్డే రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## అమిత్ షా తన మంత్రి పదవికి వెంటనే రాజీనామా చేయాలి




పామిడి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై కేంద్ర హెూం మంత్రి అమిత్ షా పార్లమెంటులో వివాదాస్పద వ్యాఖ్యలు చేయడం సరికాదని ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి సాకే ఓబులేసు అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్ఫూర్తి బాటలో నడిచే లక్షలాది మందిని అమిత్ షా అవమానించారని, కేంద్ర మంత్రి అమిత్ షా వెంటనే తన మంత్రి పదవికి రాజీనామా చేయాలన్నారు.ప్రజాస్వామ్య ఆలయంలోనే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అవమానకర వ్యాఖ్యలు చేయడం చాలా దారుణం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు ప్రతిష్టలను భాజపా, కాంగ్రెస్ లు రాజకీయ ప్రయోజనాల కోస%శీ% వాడుకుంటున్నాయన్నారు. కేంద్ర మంత్రి అమిత్ షా, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై చేసిన అనుచిత వాఖ్యలు వెనక్కి తీసుకొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలను గౌరవించాలన్నారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవల వలననే అమిత్ షా కేంద్ర హెూం మంత్రి అయ్యార న్నారు.ఇప్పటికైనా కేంద్ర హెూం మంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలన్నారు.

AP 4PG 21 12 2024 SATURDAY qxp_Layout 1 20-12-2024 11:53 PM Page 3



# పుట్లూరు మండలంలో ని అగ్రిగోల్డ్ భూములను సిపిఐ పార్టీ మండల కార్యదర్శి పెద్దయ్య ఆధ్వర్యంలో పరిశీలన

తాడిపత్రి, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఈ ప్రోగ్రాం కి ముఖ్య అతిథులుగా రాష్ట్ర సిపిఐ సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు గారు, జిల్లా సహాయ కార్యదర్శి పాలెం నారాయణ స్వామి గారు, తిరుపతి రావు గారు హాజరైనారు,

పుట్లూరు మండలంలోని అగ్రిగోల్డ్ ఆస్తులను పరిశీలిస్తూ మాట్లాడుతున్న సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు గారు. దశాబ్ద కాలంగా ఆంధ్రప్రదేశ్లో అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా ప్రభుత్వాలు వారికి న్యాయం చేయడం లేదని కూటమి ప్రభుత్వమైన ఐఏఎస్, ఐపీఎస్ లతో కూడిన కమిటీ వేసి బాధితులకు సమగ్ర న్యాయం దిశగా అడుగులు వేయాలి, అనంతపురం జిల్లాలో అగ్రిగోల్డ్ బాధితుల కుటుంబాలను పరామర్శించడానికి వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడారు. శుక్రవారం అనంతపురం పరిసర ప్రాంతాల్లో అగ్రిగోల్డ్ కి సంబంధించిన 217 ఎకరాల భూమి సిఐడి ఆధ్వర్యంలో ఉండగా ఆ భూముల్లో అగ్రిగోల్డ్ బాధితుల తరపున పర్యటించారు. 8,రాష్ట్రాల్లో 32 లక్షల మంది అగ్రిగోల్డ్ బాధితులు ఉన్నారని గుర్తు చేశారు. 6,300 కోట్ల విలువైన ఆస్తులు కూడబెట్టుకున్న అగ్రిగోల్డ్ యాజమాన్యం విలాసవంతమైన బతుకులు బతుకుతుంటే బాధితులు మాత్రం రోజుకొకరు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన చెందారు. ఆంధ్రప్రదేశ్ లో 800 మంది, తెలంగాణలో 200 మంది, కర్ణాటకలో 400 మంది, ఒరిస్సాలో 200 మంది అగ్రిగోల్డ్ బాధితులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఆస్తులు స్వాధీనం చేసుకుని కొందరి బాధితులకు ఐదు లక్షల చొప్పున పరిహారం ఇచ్చారని, జగన్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే కేవలం 900 కోట్ల పరిహారం అందించారని చెప్పారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల ముందు అగ్రిగోల్డ్ బాధితులకు సమగ్ర విచారణ చేసి న్యాయం చేస్తామని హామీ ఇచ్చిందని ఇప్పటికైనా ఐఏఎస్, ఐపీఎస్ లతో కూడిన కమిటీ ఏర్పాటు చేసి బాధితులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. 26 జిల్లాలను



కలియతిరిగి అగ్రిగోల్డ్ బాధితులకు వారి కుటుంబ సభ్యులకు కష్టాలు తీర్చాలన్నారు. 7వేల ఎకరాల అగ్రిగోల్డ్ భూములు సిఐడి అటాచ్మెంట్ చేసిందని వీటన్నింటినీ చిన్న చిన్న కమతాలుగా విభజించి అమ్మకాలు జరిపి బాధితులకు పరిహారం అందించాలని సూచించారు. విజయవాడ సమీపంలో హాయిలాండ్, విశాఖపట్నంలో యారాడ రిసార్ట్స్ తదితర ప్రాంతాల్లో భూములు వేల కోట్ల రూ-పాయలు విలువైనవి ల్యాండ్ బ్యాంకు గా ఉన్నాయని, ప్రభుత్వం వీటన్నిటినీ గుర్తించి బాధితులకు న్యాయం చేయాలన్నారు. ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకోకపోతే సంక్రాంతి తర్వాత ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

పాల్గొన్నవారుబీ-అగ్రిగోల్డ్ కస్టమర్స్ అండ్ ఏజెంట్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి కుల్లాయప్ప, సిద్దేశ్వర, జిల్లా అధ్యక్షులు నారాయణప్ప,

సిపిఐ పార్టీ నియోజకవర్గ కార్యదర్శి టి, నారాయణస్వామి తాడిపత్రి నియోజకవర్గ కార్యదర్శి టి రంగయ్య, తాడిపత్రి పట్టణ కార్యదర్శి చిరంజీవి యాదవ్, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు ఆనంద్ , ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం నియోజకవర్గ అధ్యక్ష కార్యదర్శులు, పెద్దిరాజు, శీన, ఓబుల పత్తి, పెద్దన్న, బాలు, బాలకొండయ్య, దావీద్, దేవరాజు, వెంకట శివ, సురేంద్ర, నాగ రంగయ్య, నడిపి నారాయణ, ధన, నవీన్, అగ్రిగోల్డ్ బాధితులు తదితరులు

# రక్షత మంచినీరు గగనతల్యం







ఉరవకొండ, డిసెంబర్ 20 (అనంత ప్రభ)

ఉరవకొండ వాసులకు మంచినీరు, రక్షిత మంచినీరు గగనతుల్యమైంది. పేరుకే రక్షిత మంచినీటి సరఫరా. క్షేత్రస్థాయిలో మాత్రం కలుషిత నీరు విడుదల చేస్తున్నారని ఆరోపణలు బలంగా వినిపిస్తున్నాయి. ప్రతి మనిషి సగటున 20 కిలోల బరువుకు ఒక లీటర్ సేవించాలి. మహిళలు అయితే2. 7లీటర్లు, పురుషులు అయితే 3. 7లీటర్లు సేవించాలి.ఉరవకొండ వాసులకు తుంగభద్ర డ్యాం నుంచి కనేకల్ చిక్కన్నేశ్వర స్వామి చెరువుకు అక్కడి నుంచి నింబగల్ హెడ్ వర్క్స్ గుండా తాగునీటిని ఉరవకొండకు విడుదల చేస్తున్నారు. నింబగల్లు వద్ద ఉన్న ఫిల్టర్ బెడ్లు సక్రమంగా పనిచేయడం లేదు.వాటిని శుభ్రం చేసి అందులో ఇసుక వేసి తద్వారా నీటిని శుభ్రపరిచి ట్యాంకులకు నింపి, నీటి సరఫరాను విడుదల చేయాలి. డి ఈ ఈ, ఏ ఈ ఈ సిబ్బంది అలా చేయటం లేదు. ఫిల్టర్ చేయని నీటిని అలాగే విడుదల చేయటంతో ఉరవకొండ, చుట్టుపక్కల గ్రామాలకు చెందిన ప్రజలు కలుషిత నీటిని సేవించి రోగాల బారిన పడాల్సి వస్తోంది. నింబుగ ల్లు లో మూడు చెరువులు ఉన్నాయి. తాగు నీటిని ఫిల్టర్ చేయకుండా విడుదల చేయటంతో బురద తో కలిసి, నీటి రంగు మారుతుంది.ప్రజలకు రక్షత నీటిని సరఫరా చేయాల్సిన బాధ్యత అధికారులదే. నీటిని పరీక్షించి విడుదల చేయాలి. అయితే పరీక్షించి విడుదల చేసిన దాఖలాలు మచ్చుకైనా లేవు. తద్వారా రక్షిత మంచి నీరు గగన తుల్యం అయ్యింది. ఇక మంచినీటి వారానికి ఒక మారు విడుదల చేస్తున్నారు. జల వనరులు ఉన్నా వాటిని సద్వినియోగం చేసుకోవటం లో అధికారులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారు. అధికారులు అందుబాటులో ఉండరు. చుట్టపు చూపుగా విధులు నిర్వర్తిస్తున్నారు. ఈ కారణంగా వేసవిలో నెలకు ఒక మారు నీరు విడుదల చేయడంతో ఒంటరి మహిళలు, వృద్ధులు, ప్రజలు తాగునీటి కోసం పడరాని పాట్లు పడ్డారు. గత తప్పిదాల నుంచి గుణపాఠాలు నేర్చుకోవడం లేదు. పాడిన పాటనే పాడరా పాచిపళ్ల దాసరి అనే చందంగా అధికారులు తీరు మారింది. ఉరవకొండ చరిత్రలో ఎప్పుడూ లేనంత తాగునీటి ఎద్దడి సృష్టికర్తలు ఇంజనీర్లే.. అలాంటి వారికి ఉత్తమ ప్రశంసా పత్రాలు ఎందుకు ఇచ్చారు ఏ ప్రామాణికత ఆధారంగా ఇచ్చారుఅర్థం కాని మిలియన్ డాలర్ల ప్రశ్నగా మిగులుతోంది.నీటి కాలుష్యంతో జలుబు డయేరియా, శ్వాసకోశ సంబంధిత వ్యాధులు ప్రబలుతున్న దృష్ట్యా సక్రమంగా మంచినీటిని విడుదల చేయాలి అలాగే రక్షిత మంచినీటిని విడుదల చేసి ప్రజల ఆరోగ్యం దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.









# పెసరపప్పు - సొరకాయతో క్రిస్పీ దోశె, పిల్లలకు బెస్ట్ బ్రేక్‌ఫాస్ట్



క్యాబేజీతో చేసే వంటలు చాలా తక్కువ. కూర, వేపుడు, మంచురియా మాత్రమే చేస్తారనుకుంటాం కానీ వాటితో వడలు కూడా చేసుకోవచ్చు. పిల్లలకు, పెద్దలకు నచ్చే స్నాక్ రెసిపీ. ఒకసారి చేసుకుంటే మళ్లీ తినాలనిపిస్తుంది.వీటిని చేయడం పెద్ద కష్టమేం కాదు.

కావాల్సిన పదార్థాలు ,క్యాబేజీ తరుగు - ముప్పావు కప్పు
మినప్పప్పు - అర కప్పు, కొత్తిమీర తరుగు - పావు కప్పు
పచ్చిమిర్చి - ఒకటి, ఉప్పు -రుచికి సరిపడా
నీళ్లు - తగినన్ని, నూనె - డీప్ ఫ్రై చేయడానికి సరిపడా
పచ్చి బఠానీ - పావు కప్పు, ఉల్లిపాయ - ఒకటి


తయారీ ఇలా

1. మినపప్పు నాలుగ్గంటలు నానబెట్టి రుబ్బుకోవాలి. నీరు ఎక్కువగా వేయకుండా చిక్కగా రుబ్బుకోవాలి.
2. క్యాబేజీ సన్నగా తరుక్కోవాలి. పచ్చి బఠానీలు ఉడకబెట్టాలి.
3. పచ్చిబఠానీలను మెత్తగా చేత్తో నలిపేయాలి.
4. మినపప్పు రుబ్బును గిన్నెలో వేసి అందులో పచ్చిబఠానీల పేస్టు, క్యాబేజీ తరుగు, ఉల్లిపాయల తరుగు, పచ్చిమిర్చి తరుగు వేసి కలపాలి.
5. అందులో ఉప్పు, కొత్తిమీర వేసి బాగా కలపాలి.
6. కళాయిలో నూనె వేసి వేడెక్కనివ్వాలి.
7. రుబ్బును వడల్లా నూనెలో వేయించుకుంటే క్యాబేజీ వడలు రెడీ అయిపోతాయి.
8. నూనెను పీల్చే కాగితంపై వాటిని వేస్తే వడల్లో ఉన్న నూనెను పీల్చేస్తాయి.

క్యాబేజీ ఉపయోగాలు...

క్యాబేజీ వాసన చాలా మందికి నచ్చదు. కానీ అది పోషకాల పుట్ట. ఇందులో కాల్షియం, అయోడిన్, పొటాషియం, సల్ఫర్, ఫాస్పరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి. విటమిన్ల విషయానికి వస్తే ఎ, బి, సి , ఇ, కెతో పాటూ ఫోలిక్ యాసిడ్లు లభిస్తాయి. ఈ కూర తినడం వల్ల బరువు పెరగరు. క్యాలరీలు చాలా తక్కువగా లభిస్తాయి. దీనిలో యాంటీ బ్యాక్టీరియల్, యాంటీ వైరల్ శక్తి అధికం. క్యాబేజీని తరచూ తినడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. మహిళలు దీన్ని తినడం రొమ్ము క్యాన్సర్ వచ్చే అవకాశం తగ్గుతుంది. అయితే అధికంగా తింటే మాత్రం సమస్యలు వస్తాయి. ఆడవారిలో థైరాయిడ్ వచ్చే ప్రమాదం ఉంది. అందుకే వారానికి రెండు మూడు సార్లు కన్నా ఎక్కువ తినకూడదు. గుండెజబ్బులు, స్ట్రోక్ వచ్చే అవకాశాన్ని, చర్మ సంబంధిత సమస్యల్ని, అల్సర్లను తగ్గించే లక్షణం ఉంది. దీనిలో విటమిన్ సి పుష్కలంగా ఉంటుంది. దీనితో చేసిన వంటలు తినడం వల్ల రోగనిరోధక వ్యవస్థ మెరుగుపడుతుంది. చైనీయులు క్యాబేజీ రసాన్ని ఔషధాల్లో వాడతారు. పచ్చి క్యాబేజీ రసాన్ని తాగినా ఎంతో మేలు జరుగుతుంది. క్యాబేజీని పచ్చిగా కూడా తినగం, ఫాస్ట్ ఫుడ్‌లలో పచ్చిగానే చల్లుతారు. రైస్‌కు ఇవి ఎంతో రుచిని ఇస్తాయి. ఇక టమోటా వేసి వండే క్యాబేజీ కూర,క్యాబేజీ వేపుడు చాలా రుచిగా ఉంటాయి. పిల్లలకు దీన్ని కనీసం వారానికి రెండు సార్లు పెట్టడం వల్ల చాలా మేలు జరుగుతుంది.

# మటన్ మెత్తగా, త్వరగా ఉడకాలంటే.. ఈ టిప్స్ ఫాలో అవ్వండి..!



అల్లం..

మటన్ ఉడికించేప్పుడు దానిలో అల్లం తురిమి/ అల్లం పేస్ట్ వేయండి. ఇలా చేస్తే.. మటన్ తర్వగా ఉడుకుతుంది. అల్లంలోని ప్రొటియోల్కెటి ఎంజైమ్స్ కారణంగా.. మటన్ మెత్తగా, త్వరగా ఉండుకుతుంది. మటన్ కూరలో సాధారణంగా అల్లంవెల్లుల్లి పేస్ట్ వేస్తూ ఉంటాం. కానీ ముందు అల్లం తురము వేసి మాంసం ఉడికిన తర్వాత అల్లం వెల్లుల్లి పేస్ట్ వేయండి.

బొప్పాయి..

మటన్ ఉడికేప్పుడు.. బొప్పాయి ముక్కలు వేసినా త్వరగా, మెత్తగా ఉండుకుతుంది. కుక్కర్‌లో మటన్ ఉడికించేప్పుడు.. పచ్చి బొప్పాయి ముక్క వేసి మూత పెట్టండి. ఇలా చేస్తే మాంసం మెత్తగా ఉడకడమే కాదు, మృదువుగానూ ఉంటుంది. బొప్పాయిలోని పెపైన్ అనే ఎంజైమ్ మాంసంలోని బంధాలు విడిగొడుతుంది. బొప్పాయిలోని ఎంజైమ్స్ మటన్ తొందరగా ఉడకడానికి సహాయపడతాయి. బొప్పాయి ఎక్కువగా వేయవద్దు.. ఇలా చేస్తే కర్రీ టేస్ట్ మారిపోతుంది.

పెరగుతో మారినేట్ చేయండి..

మటన్ వండటానికి ఒక గంట ముందు.. మాంసాన్ని పెరుగులో మారినేట్ చేయండి. ఇలా మాంసాన్ని పెరుగులో గంటసేపు నానబెటితే త్వరగా ఉడుకుతుంది

# ఇంట్లోనే ఈజీగా పీల్ ఆఫ్ మాస్క్ తయారు చేసుకోండిలా..!

చాలామంది అమ్మాయిలు.. వాళ్ల బ్యూటీ కేర్‌లో పీల్ - ఆఫ్ మాస్క్‌లు వాడుతూ ఉంటారు. పీల్ - ఆఫ్ మాస్క్‌లు చర్మాన్ని ఎక్స్‌ఫోలియేట్ చేస్తాయి. ఇవి డెడ్ సెల్స్‌ను తొలగించి, చర్మ రంధ్రాలను అన్‌లాగ్ చేయడంలో సహా-యపడతాయి. చర్మం నుంచి మురికి, నూనె, ఇతర మలినాలను తొలగించి రిఫ్రెష్‌గా మారుస్తుంది. మొటిమలు, మొటిమల మచ్చలను తొలగిస్తాయి. పీల్-ఆఫ్ మాస్క్‌లను తరచుగా వాడితే.. చర్మం మృదువుగా, కోమలంగా మార-ుతుంది. ముడతలు, గీతలు కూడా మాయం అవుతాయి. అయితే, చాలామంది మార్కెట్లో తొరికే పీల్ - ఆఫ్ మాస్క్‌లను ఎక్కువగా వాడుతూ ఉంటారు. మన ఇంట్లో దొరికే సహజ పదార్థాలతో.. పీల్ - ఆఫ్ మాస్కాలను సులభంగా తయారు చేసుకోవచ్చు.

చార్కోల్ పీల్ - ఆప్ మాస్క్..

మీ సౌంద్య సంరక్షణలో చార్కోల్ అద్భుతం చేస్తుందనే చెప్పాలి. ఇది చర్మం నుంచి టాక్సిన్స్‌ను బయటకు పంపుతుంది. చర్మ రంధ్రాలను లోతుగా శుభ్రపరుస్తుంది. పోర్స్ బిగించి, చర్మం యవ్వనంగా కనిపించేలా చేస్తుంది. చర్మాన్ని కాంతివంతంగా మారుసుతుంది. చార్కోల్ పీల్ - ఆప్ మాస్క్‌ను తయారు చేయడానికి.. ఒక టేబుల్ స్పూన్ యాక్టివేటెడ్ చార్‌కోల్ పౌడర్, ఒక టేబుల్ స్పూన్ బెంటోనైట్ క్లే, ఒక టేబుల్ స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్‌ను ఒక గిన్నెలో తీసుకుని మిక్స్ చేయండి. దీనిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి పేస్ట్‌లా చేయాలి. దీన్ని మీ ముఖానికి ప్యాక్‌లా అప్లై చేయండి. ఇది 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని మెల్లగా తొలగించండి. ఇలా వారానికి రెండు సార్లు చేస్తే.. మీ ముఖం ప్రకాశవంతంగా మారుతుంది.

ఎగ్ వైట్ పీల్ - ఆఫ్ మాస్క్..

ఎగ్ వైట్‌లో ప్రోటీన్ మెండుగా ఉంటుంది. ఇది చర్మాన్ని బిగుతుగా ఉంచుతుంది, మొటిమలు, మొటిమల మచ్చలను దూరం చేస్తుంది. మొటిమల సమస్యతో బాధపడే వారికి ఈ పీల్ - ఆఫ్ మాస్క్ ఎఫెక్టివ్‌గా పనిచేస్తుంది. దీన్ని త-యారు చేయడానికి.. గుడ్డు తెల్లసొనను.. నురుగులా అయ్యేవరకు బీట్ చేయండి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 10-15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దాన్ని పీల్ చేయండి.

కాఫీ పీల్ - ఆఫ్ మాస్క్..

కాఫీలో యాంటీఆక్సిడెంట్ గుణాలు మెండుగా ఉంటాయి. ఇది వృద్ధాప్యా ఛాయలను నిరోధిస్తుంది, వాపును తగ్గిస్తుంది, చర్మాన్ని ప్రకాశవంతం చేస్తుంది. కాఫీ పీల్-ఆఫ్ మాస్క్‌ను తయారు చేయడానికి, ఒక టేబుల్ స్పూన్ కాఫీ పొడిలో, ఒక టేబుల్ స్పూన్ తేనెను, అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ మిక్స్ చేయండి. దానిలో ఒక టేబుల్ స్పూన్ నీళ్ళు వేసి మెత్తగా పేస్ట్ అయ్యేవరకు కలపాలి. దీన్ని మీ ముఖానికి అప్లై చేసి.. 15 నుంచి 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఈ తర్వాత పీల్ ఆఫ్ చేయండి. ఈ మాస్క్ మీ చర్మాన్ని మృదువుగా, రిఫ్లేష్‌గా ఉంచడమే కాకుండా.. ముతలు, గీతలను తగ్గిస్తుంది.

కీరా పీల్ - ఆఫ్ మాస్క్..


వేసవి అధిక ఉష్ణోగ్రతల నుంచి చర్మాన్ని రక్షించడానికి.. కీరా పీల్ ఆఫ్ మాస్క్ బెస్ట్ అని చెప్పొచ్చు. కీరా శీతలీకరణ గుణాలు మెండుగా ఉంటాయి, ఇది వడదెబ్బ తగిలిన చర్మాన్ని శాంతపరుస్తుంది, మంట, ఎరుపును దూరం చేస్తుంది. కీరా పీల్ - ఆఫ్ మాస్క్ తయారు చేయడానికి. కీరా పేస్ట్‌లో ఒక టేబులు స్పూన్ అన్ ఫ్లేవర్డ్ జెలటిన్ వేస్ మెత్తని పేస్ట్‌లా చేయండి. ఈ పేస్ట్‌ను ముఖానికి అప్లై చేసి.. 20 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత పీల్



AP 4PG 21 12 2024 SATURDAY qxp_Layout 1 20-12-2024 11:53 PM Page 4



# వన్ అండ్ ఓన్లీ రష్మిక .. ఒకే నెలలో రెండు 900 కోట్ల సినిమాలతో ఏ హీరోయిన్‌కి లేని రికార్డ్

ప్రస్తుతం భారతీయ చిత్ర పరిశ్రమలో ఉన్న టాప్ మోస్ట్ హీరోస్ లిస్ట్ లో మన సౌత్ హీరోల పేర్లే ఎక్కువ కనిపిస్తాయి. వీరితో పాటుగా ఇండియన్ సినిమా టాప్ అండ్ బిజీ హీరోయిన్స్ లిస్ట్ తీసినా హిందీ హీరోయిన్స్ పేర్లు ఎక్కువ రావచ్చు కానీ ఒక్క హీరోయిన్ డామినేషన్ మాత్రం మామూలు లెవెల్లో లేదని చెప్పాలి. కాగా ఆ హీరోయిన్ నే నేషనల్ క్రష్ రష్మికా మందన్నా..

రష్మిక పరిచయం అవ్వడానికి సౌత్ నుంచే అయ్యినప్పటికీ ఇపుడు పాన్ ఇండియా సినిమాని రూల్ చేస్తుంది. కాగా రష్మిక హీరోయిన్ గా ఇపుడు చేస్తున్న లేటెస్ట్ చిత్రాలు చాలానే ఉన్నాయి కానీ తాను నటించిన లేటెస్ట్ భారీ చిత్రం ఒకటి మాత్రం ఇండియన్ సినిమాని షేక్ చేస్తుంది. ఆ సినిమానే పుష్ప 2 ది రూల్.

ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ హీరోగా దర్శకుడు సుకుమార్ కాంబినేషన్ లో వచ్చిన ఈ చిత్రంలో రష్మిక తన పెర్ఫామెన్స్ తో పాటుగా బోల్డ్ హాట్ షోతో కూడా ఓ రేంజ్ లో అలరించింది. కాగా ఈ సినిమాతోనే రష్మికా తన కెరీర్‌లో మొట్టమొదటి 1000 కోట్ల క్లబ్‌లో చేరిన సినిమాలో నటించిన హీరోయిన్‌గా నిలిచారు. అయితే ఆమె ఇపుడు టోటల్ ఇండియన్ సినిమా దగ్గర ఒక ఇంట్రెస్టింగ్ అండ్ సెన్సేషనల్ రికార్డు తాను తన ఖాతాలో వేసుకున్నట్టుగా ఇపుడు తెలుస్తుంది.

ఒక్క ఏడాది వ్యవధిలో అది కూడా ఒకే నెలలో యాదృచ్ఛికంగా ఆమె నటించిన సెన్సేషనల్ పెర్ఫామెన్స్ చిత్రాలు 900 కోట్లకి పైగా గ్రాస్ ని అందుకొని సంచలనం సెట్ చేసాయి. దీనితో ఇండియన్ సినిమా దగ్గర రష్మిక మందన్నాకి ఈ బోగ్ రికార్డు సొంతం అయ్యింది అని చెప్పాలి. మరి ఒక 900 కోట్ల సినిమా లేటెస్ట్ పుష్ప 2 అని అందరికీ తెలుసు. కానీ మరో సినిమా ఏదంటే .. సరిగ్గా ఇదే డిసెంబర్ 2023లో విడుదల అయ్యిన చిత్రం యానిమల్.

బాలీవుడ్ స్టారో హీరో రణబీర్ కపూర్ నటించిన ఈ చిత్రాన్ని తెలుగు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగా తెరకెక్కించారు. ఇలా ఒకే నెలలో రెండు సార్లు 900 కోట్ల బాక్సాఫీస్ కలెక్షన్స్ కొట్టిన వన్ అండ్ ఓన్లీ హీరోయిన్ గా ఇపుడు ఇండియన్ సినిమా దగ్గర నేషనల్ క్రష్ నిలిచింది. అంతేకాదు.. ఈ రెండు సినిమాల్లో కూడా హీరోలు రష్మిక కాళ్ళ దగ్గరే వచ్చారు అని మరో క్రేజీ కో ఇన్సిడెంట్ కూడా కలిసిన సంగతి అందరికీ తెలిసిందే. దాని తర్వాత బాక్సాఫీస్ దగ్గర కూడా ఇలా కలవడం గమనార్హం.

ఇక రష్మిక నుంచి ఇది మాత్రమే కాకుండా రానున్న రోజుల్లో పాన్ ఇండియా లెవెల్లో మరిన్ని చిత్రాలు ఉన్నాయి. వీటిలో ధనుష్ తో కుబేర.. అలాగే హిందీలో సల్మాన్ ఖాన్ మురుగదాస్ కాంబినేషన్‌లో తెరకెక్కుతోన్న సికందర్. అలాగే మరిన్ని ఇతర సినిమాలు చేస్తూ రష్మిక బాలీవుడ్ హీరోయిన్స్ కి సైతం గట్టి పోటీని ఇస్తూ టాప్ రేంజ్ లో దూసుకెళ్తుంది. ప్రస్తుతానికి పుష్ప 2 సక్సెస్‌ని రష్మిక ఎంజాయ్ చేస్తున్నారు.



# బ్లూ కలర్ డ్రెస్‌లో రకుల్ స్టన్నింగ్ లుక్..



సాధారణంగా ఆర్మీ బ్యాక్‌గ్రౌండ్ ఉన్న కుటుంబంలో అంతా ఎంత స్ట్రిక్ట్‌గా ఉంటారో తెలిసిందే. అలాంటి ఫ్యామిలీ నుంచి వచ్చి టాప్ హీరోయిన్‌గా ఎదిగారు రకుల్ ప్రీత్ సింగ్. ఇండస్ట్రీలో అడుగుపెట్టిన అనతికాలంలోనే స్టార్ హీరోయిన్ స్టేటస్ అందుకున్నారు రకుల్. ప్రస్తుతం తెలుగు తెరకు దూరంగా హిందీలోనే తన అదృష్టం పరీక్షించుకుంటున్నారు. తాజాగా ఆమె సోషల్ మీడియాలో షేర్ చేసిన ఫోటోలు వైరల్ అవుతున్నాయి.

10 అక్టోబర్ 1990న పంజాబీ సిక్కు కుటుంబంలో న్యూఢిల్లీలో జన్మించారు రకుల్ ప్రీత్ సింగ్. ఆమె తండ్రి కుల్వీందర్ సింగ్ ఆయన ఆర్మీలో ఆఫీసర్.. తల్లి రాజేందర్ కౌర్. ధౌలా కౌన్‌లోని ఆర్మీ పబ్లిక్ స్కూల్‌లో ప్రాథమిక విద్యాభ్యాసం, ఢిల్లీలోని జీసస్ అండ్ మేరి కాలేజీలో మ్యాథమేటిక్స్‌లో డిగ్రీ పూర్తి చేశారు రకుల్. క్రమశిక్షణ, సమయపాలన, కష్టపడే తత్వాన్ని తన పేరెంట్స్ నుంచే నేర్చుకున్నానని రకుల్ ఎన్నో వేదికలపై తెలిపారు ఈ ముద్దుగుమ్మ. వారే తనకు ఇన్స్పిరేషన్ అని.. జీవితంలో అనుకున్నది సాధించడానికి తనను వెన్నుతట్టి ప్రోత్సహించారని తన తల్లిదండ్రుల గురించి గొప్పగా చెబుతుంటారు.

అందరూ నటనపై ఆసక్తితోనో, ప్యాషన్‌తోనో సినీ పరిశ్రమలో అడుగుపెడుతుంటారు. అయితే రకుల్ మాత్రం కేవలం పాకెట్ మనీ కోసం ఇండస్ట్రీలో అడుగుపెట్టారట. తొలుత కన్నడంలో గిల్లి సినిమాతో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన రకుల్.. తర్వాత మోడలింగ్‌లో దుమ్మురేపారు. సందీప్ కిషన్ హీరోగా నటించిన వెంకటాద్రి ఎక్స్‌ప్రెస్ మూవీతో తెలుగువారిని పలకరించారు . ఈ సినిమాలో ఆమెకు నేమ్ అండ్ ఫేమ్ వచ్చింది . వచ్చిన ప్రతి అవకాశాన్ని అందుకుంటూ టాలీవుడ్‌లో స్టార్ హీరోయిన్‌గా వెలుగొందారు. చిన్నా, పెద్దా అందరికీ రకుల్ ప్రీత్ సింగే హీరోయిన్‌గా కావాలి అన్నంతగా బలమైన ముద్రవేశారు.

టాలీవుడ్, కోలీవుడ్, బాలీవుడ్‌లలోనూ ఛాన్స్‌లు పట్టేసింది రకుల్. తన సంపాదనను తెలివిగా పలు వ్యాపారాల్లో పెట్టుబడులు పెట్టి రెండు చేతులా సంపాదిస్తున్నారు. బాలీవుడ్ నటుడు, నిర్మాత అయిన జాకీ భగ్నానితో కొన్నాళ్లు డేటింగ్ చేసిన రకుల్ ప్రీత్ సింగ్ ఆయనను పెళ్లాడారు. ప్రస్తుతం హిందీలో దే దే ప్యార్ దే 2లో నటిస్తున్నారు. అన్షుల్ శర్మ దీనికి దర్శకుడు కాగా వచ్చే ఏడాది మార్చిలో ఈ సినిమాను రిలీజ్ చేయనున్నారు.

# ధనుష్‌తో కాంట్రవర్సీపై నయనతార ఓపెన్ క్లారిటీ .. ఇంత జరిగినా తగ్గట్లేదుగా



రీసెంట్‌గా సౌత్ ఇండస్ట్రీలో ఓ రేంజ్‌లో హైలైట్ అయిన పలు అంశాల్లో భారీ సినిమాల విడుదలలు మాత్రమే కాకుండా వాటితో పాటుగా పలు క్రేజీ కాంట్రవర్సీలు కూడా స్పెషల్ అటెన్షన్ ని తెచ్చుకున్నాయి . వీటిలో కొన్ని రోజులు అయినా మాంచి ఎంటర్టైన్మెంట్‌ని ఇచ్చిన కాంట్రవర్సీ మాత్రం తమిళ స్టార్ హీరో అండ్ హీరోయిన్లు ధనుష్ , నయనతారల కాంట్రవర్సీ అని చెప్పాలి.

భారీ మొత్తంలో డబ్బులకి తన పెళ్లి డాక్యుమెంటరీ హక్కులను పాపులర్ ఓటిటి సంస్థ నెట్ ఫ్లిక్స్‌కి అమ్ముకున్న సంగతి తెలిసిందే. ఈ డాక్యుమెంటరీలో ధనుష్ నిర్మాణం వహించిన నానుమ్ రౌడీ దాన్ సినిమా తాలూకా విజువల్స్ ఒక మూడు సెకండ్స్ పాటు కనిపించడంతో ధనుష్ లీగల్ గా తన సినిమా కాపీ రైట్ ఇష్యూ రైజ్ చేసి నయన్ కి షాకిచ్చాడు.

అయితే ధనుష్ సైలెంట్ గానే నోటీసులు పంపితే దానిని నయనతార ఓపెన్ గా పెద్ద ప్రెస్ నోట్ రిలీజ్ చేసి బహిర్గతం చేసింది. ఇక అక్కడ నుంచి ఇద్దరి నడుమ మంచి మసాలా స్టార్ట్ అయ్యింది. మొదట నయన్‌కి చాలా మంది సపోర్ట్ చేసినప్పటికీ నెమ్మదిగా ధనుష్‌కి పాజిటివిటీ పెరగడం మొదలైంది. ఇలా ఇద్దరి నడుమ రగడ పెరుగుతూ వెళుతుంది.

మరి ధనుష్ తనకి 10 కోట్లు కట్టాలని నయన్‌ని ఇరికిస్తే నయన్ ఏమో ఇన్ డైరెక్ట్ గా పలు వార్నింగ్స్ కూడా ఇచ్చేది. ఇలా ఈ హైడ్రామా ఇపుడు ఒక రియాలిటీకి వస్తుంది. లేటెస్ట్‌గా నయనతార ఈ కాంట్రవర్సీపై డైరెక్ట్‌గానే ఓపెన్ అయ్యింది. తాను ఏం చెప్తుందంటే.. తాము డాక్యుమెంటరీ సమయంలోనే ఆ సినిమా విజువల్స్ కోసం ధనుష్ ని అప్రోచ్ కావడానికి ట్రై చేసాం అని నయన్ తెలిపారు. తన దగ్గర నుంచి నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ తీసుకుందాం అనే అనుకున్నాము కానీ అతను అందుబాటులో లేడు అని చెప్పింది.

అలాగే తాము ఆ సినిమా నుంచి కేవలం నాలుగు లైన్స్ మాత్రమే తీసుకుందాం అనుకున్నాము కానీ అది కూడా కుదరలేదు. అయినా తమ డాక్యుమెంటరీలో చూపించిన విజువల్స్ కూడా అప్పుడు యూనిట్ సభ్యులు సెల్‌ఫోన్ కెమెరాతో చిత్రీకరించినవి మాత్రమేనని నయనతార తెలిపారు. ఇవి కేవలం షూట్ మధ్యలో విజువల్స్ అని.. వాటికి కూడా అభ్యంతరం చెప్పడం తనకు నచ్చలేదు అన్నట్టు వ్యాఖ్యానించింది

ధనుష్ తమకి మంచి ఫ్రెండ్ అయినప్పటికీ ఇలా జరిగిపోయింది అని నయనతార తెలిపారు. అయినా తాను భయపడటం లేదని.. నేను ఏదన్నా తప్పు చేస్తే భయపడాలి తప్ప.. నేను తప్పు చెయ్యలేదు కాబట్టి భయపడను అని ఈ వివాదంపై కీలక కామెంట్స్ చేసింది. దీనితో వీరి కాంట్రవర్సీలో ఫైనల్ గా ధనుష్ పై కామెంట్స్ చేయడం కోలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. ఇది పక్కన పెడితే ధనుష్ , నయనతారలు పలు చిత్రాలు చేస్తూ బిజీగా ఉన్నారు.

# వికటకవి వెబ్ సిరీస్ రివ్యూ అండ్ రేటింగ్

శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం జరుగుతున్న ప్రాంతంలోని అమరగిరి ప్రాంతంలోని దేవతల గుట్ట ఆటవీ ప్రాంతంలో మిస్టరీగా ప్రజలు జ్ఞాపకశక్తి కోల్పోయి గతం కోల్పోతుంటారు. ఈ మిస్టరీని ఛేదించడానికి ఉస్మానియా యూనివర్సిటీకి చెందిన విద్యార్థి రామకృష్ణ (నరేష్ అగస్త్య) డిటెక్టివ్ అవతారం ఎత్తి అమరగిరి చేరుకొంటాడు.

అమరగిరి గ్రామస్థులు ఎందుకు గతాన్ని మరిచిపోతుంటారు? దేవతల గుట్టలో అగ్ని వర్షం కురువడానికి దేవత శాపమే కారణమా? ఇంతకు రామకృష్ణ ఎవరు? అమరగిరికి రామకృష్ణ ఎందుకు వెళ్లాడు? రామకృష్ణను ఆ గ్రామ పెద్ద రాజ నర్సింహ రావు (సిజ్జు), ఎమ్మెల్యే రఘుపతి (రఘు కుంచె) ఎందుకు అడ్డుకున్నారు? మహాదేవ్ (తారక్ పొన్నప్ప)కు రామకృష్ణ ఉన్న రిలేషన్ ఏమిటి? లక్ష్మీ (మేఘా ఆకాశ్)తో ప్రేమ బంధం ఎలా సాగింది? సౌత్ పాకిస్థాన్ ఏర్పాటు లక్ష్యంగా అజయ్ ఖాన్ చేసిన దుష్ట ప్రయత్నాలను రామకృష్ణ ఎలా తిప్పికొట్టాడు? అనే ప్రశ్నలకు సమాధానమే వికటకవి వెబ్ సిరీస్ కథ.

వికటకవి కథ విషయానికి వస్తే.. శ్రీశైలం ప్రాజెక్టు నిర్మాణం బ్యాక్ డ్రాప్‌తో స్టోరీ 70వ దశకంలో ప్రారంభమవుతుంది. అటవీ ప్రాంతంలో ఓ ప్రదేశానికి వెళ్లిన వారంతా గతాన్ని మరిచిపోవడమనే పాయింట్‌తో ప్రేక్షకుడిని కథలోకి దర్శకుడు ప్రదీప్ మద్దాలి తీసుకెళ్లిన తీరు బాగుంది. చిన్న చిన్న ట్విస్టులతో ప్రతీ ఎపిసోడ్‌లో ఇంట్రెస్ట్ క్రియేట్ చేసిన విధానం బాగుంది. ఫ్లాష్ బ్యాక్‌ను డీల్ చేసిన విధానం, పాత్రలను కథలోకి జొప్పించిన విధానం ఆయన ప్రతిభకు అద్దం పట్టింది. ఎమోషన్స్‌తోపాటు యాక్షన్ పార్టుగా తీర్చిదిద్దిన తీరు మెప్పించేలా ఉంది.

నటీనటుల విషయానికి వస్తే.. రామకృష్ణగా నరేష్ అగస్త్య బెస్ట్ పెర్ఫార్మెన్స్ ఇచ్చాడనే కంటే.. వెబ్ సిరీస్‌ను మొత్తం తన భుజాల మీద మోశాడనే చెప్పాలి. రామకృష్ణగా మాత్రమే కనిపిస్తూ.. మెచ్యూరిటీతో కూడిన నటనను ప్రదర్శించాడు. తన కెరీర్‌లో ఈ వెబ్ సిరీస్ ద్వారా బెస్ట్ ఇచ్చాడనే ఫీలింగ్ కల్పించాడు. రాజాగా సిజ్జు హుందాతనంతో కనిపించాడు. ఎమ్మెల్యే రఘుపతిగా మరోసారి రఘు కుంచె చెలరేగిపోయాడు. పవర్‌ఫుల్ విలనిజంతో నటుడుగా తన రేంజ్ ఏంటో చెప్పకనే చెప్పాడు. మహదేవగా తారక్ పొన్నప్ప, లక్ష్మీగా మేఘా ఆకాశ్, మిగితా పాత్రల్లో కనిపించిన వారంత ఉత్తమ నటనను ప్రదర్శించారు.

మిస్టరీ, సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు ఏం రేంజ్ మ్యూజిక్ కావాలో ఆ స్థాయిలో అజయ్ అరసదా సంగీతాన్ని అందించాడు. సోషబ్ సిద్ధిఖీ సినిమాటోగ్రఫి సిరీస్‌ను రిచ్‌గా మార్చింది. స్టోరీ ఎలిమెంట్స్‌కు తగినట్టుగా కలర్ టోన్ ఉపయోగించిన తీరుతొ సన్నివేశాలు మరింత రిచ్‌గా కనిపించాయి. ఎడిటింగ్ విభాగం పనితీరు బాగుంది. సీజీ వర్క్‌పై మరింత దృష్టిపెట్టాల్సి ఉండాల్సిందనిపిస్తుంది. రజనీ తాళ్లూరి నిర్మాతగా అనుసరించిన ప్రొడక్షన్ వ్యాల్యూస్ హై స్టాండర్డ్స్‌లో ఉన్నాయి.

దేశభక్తి, రూరల్ డ్రామా, మిస్టరీ, సస్పెన్స్, యాక్షన్ తదితర అంశాలను కలబోసి రూపొందించిన థ్రిల్లర్ మూవీ వికటకవి. ఈ మధ్యకాలంలో వచ్చిన వెబ్ సిరీస్‌లో ది బెస్ట్ అనే ఫీలింగ్ కల్పిస్తుంది. యాక్టర్ల పెర్ఫార్మెన్స్, టెక్నీషియన్స్ పనితీరు ఈ సినిమాను అత్యంత బలంగా మార్చాయి. తెలంగాణ డైలాగ్స్ పర్‌ఫెక్ట్ సింక్‌లో పేలాయి. కథాపరంగా, మేఘా ఆకాశ్ క్యారెక్టర్ పరంగా కొన్ని జాగ్రత్తలు తీసుకోవాల్సి ఉండేదనిపిస్తుంది. ఓవరాల్‌గా నిరాశపరచకుండా.. మంచి అనుభూతిని కలిగిస్తుంది. జీ5 ఓటీటీలో స్ట్రీమింగ్ అవుతుంది. మీకు తీరిక ఉన్న సమయంలో చూస్తూ చక్కగా ఎంజాయ్ చేయవచ్చు. డోంట్ మిస్ ఇట్.




PRINTED, PUBLISHED & and OWNED by T VIJAYANAND, And PRINTED at M/S JBN PUBLICATIONS, # 2/381-A - RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. Published at M/S JBN PUBLICATIONS, # 2/381-A, RAGITHOTA PALEM, Near SHALOM CHURCH, Tadipatri - 515411 Anantapuram District, Andra Pradesh. PIN - 515411. Editor T VIJAYANAND, RNI NO: APTEL/2015/72694. Cell : 8886090199. E-mail ID : ananthaprabha@gmail.com